క్లుప్తంగా

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నర్సయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, నిఖాల్ మాట్లాడుతూ.. వార్డెన్ సమయపాలన పాటించకపోవడంతోపాటు, విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా వ్యహరిస్తున్నారన్నారు. వెంటనే వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నవీన్, నితిన్, అరవింద్, మహిపాల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్‌కార్మికులు చేపడుతున్న సమ్మె శనివారం నాల్గో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సంఘ అధ్యక్షుడు బాబురావు, రఫీ, అశోక్, ప్రసాద్,నర్సయ్య, ప్రవీణ్, అక్షయ్, బాబర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాం షుగర్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



బోధన్‌: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ (ఎన్‌డీఎస్‌ఎల్)ను ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని ఫ్యాక్టరీ కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం15వ రోజు కొనసాగాయి. కార్మికులు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ లేఆఫ్ కాలం నుంచి రావాల్సిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షం కురుస్తున్నా, దీక్షలను కొనసాగించారు. కార్మికులు నాగేశ్వర్‌రావు, శ్రీధర్, శ్రీనివాస్, రఘు, బాలకృష్ణ ఉన్నారు.
వర్గీకరణ ఆలోచనను విరమించుకోవాలి

ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలి



మోర్తాడ్‌: రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఏర్గట్ల మండల అధ్యక్షుడు రాజాపూర్ణానందం తెలిపారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే 'జీవోలు'



బాల్కొండ: సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే బాల్కొండలో డిగ్రీ కాలేజీ జీవోను మంత్రి ప్రశాంత్‌రెడ్డి తీసుకువచ్చారని బీజేపీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్ ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల క్రితం బాల్కొండకు డిగ్రీ కాలేజీ తీసుకువస్తామని చెప్పిన మంత్రి ఇప్పుడు తీసుకురావడం సిగ్గుచేటన్నారు. నాయకులు శ్రీకాంత్, రామన్ శివ, రాకేశ్, శివానంద్, కిషన్, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పోచంపాడ్ పీహెచ్‌సీ పరిశీలన



బాల్కొండ: మెండోరా మండలంలోని పోచంపాడ్ పీహెచ్‌సీని శనివారం రెండోరోజు నేషనల్ అస్యూరెన్స్ స్టాండర్డ్ కమిటీ సభ్యులు డాక్టర్ మహాలక్ష్మీ, డాక్టర్ ఎలిజబెత్ వర్గీస్ పరిశీలించారు. వైద్యావిధానంలో జాతీయ ప్రమాణాలను పాటించాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతి ఏటా జిల్లాలో నాలుగు పీహెచ్‌సీల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందన్నారు ఈసందర్భంగా కమిటీని సిబ్బంది సన్మానించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యులు సతీష్ రాకేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అందించాలి

- బీజేపీ నాయకుల డిమాండ్
- వలు మండలాల్లో తహసీల్దార్లకు వినతి



నవీపేటలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నందిపేట్/మాక్లూర్/నవీపేట: రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ జీవన భృతి రూ.3016 వెంటనే అందించాలని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండల కేంద్రాల్లో గల తహసీల్దార్ కార్యాలయాల వద్ద శనివారం వారు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి యువతకు, ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవటం తప్పా చేసిందేమి లేదన్నారు. ఈ సారి రానున్న ఎన్నికల్లో కేసీఆర్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్, శ్రీకాంత్, మండల అధ్యక్షులు సురేష్‌నాయక్, భానుగౌడ్, నాయకులు అజ్జిరి సాయినాథ్, కోహినూర్ అనిల్, సాగర్, హరీష్ గౌడ్, రవి, నరేష, మహేష్, రాజేశ్వర్, ప్రణీత్, శ్రీనాథ్, సాగర్, హరీష్‌గౌడ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిట్టు ప్రశాంత్‌గౌడ్, బండారి రాజశేఖర్, అఖిల్ శ్రవణ్ సందీప్ పాల్గొన్నారు.



మాక్లూర్‌లో..



నందిపేటలో..

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి





బోధన్‌లో 5కె రన్‌లో పాల్గొన్న ఆర్డీవో రాజా గౌడ్, అధికారులు.. ఆర్మూర్ పట్టణంలో..

బోధన్‌: ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రాజాగౌడ్ పేర్కొన్నారు. పట్టణంలో శనివారం ప్రభుత్వ వివిధ శాఖల ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించారు. ర్యాలీలో ఆర్డీవో రాజాగౌడ్ పాల్గొని, మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠతకు ఓటు హక్కు కీలకమన్నారు. ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామన్నారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్త ఓటరు నమోదు, చేర్పులు, మార్పులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌టౌన్ సిఐ ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ పట్టణంలో శనివారం ఆర్డీవో వినోద్‌కుమార్ 5కే రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు అనేది వజ్ర యుధమని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా విలువైందన్నారు. తహసీల్దార్ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్, ఎస్సైలు గంగాధర్, అశోక్, అంజవ్వ, ఎంఈవో రాజగంగారాం, డిప్యూటీ తహసీల్దార్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి భద్రత తగ్గించడం సరికాదు

నందిపేట్ (ఆర్మూర్): పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం భద్రత సిబ్బందిని తగ్గించడం సరికాదని కాంగ్రెస్ జిల్లా నాయకులు పెంట ఇంద్రుడు విమర్శించారు. మండలంలో శనివారం ఆయన మాట్లాడారు. సెక్యూరిటీ ఉన్నా, లేకున్నా రేవంత్‌రెడ్డిని ప్రజలు కాపాడుకుంటారన్నారు. బీఆర్ఎస్ నాయకులు గన్‌మెన్లు, పోలీసులు లేకుండా ప్రజల్లోకి వచ్చే దమ్ముందా ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.

కలుపుమొక్కల నివారణపై అవగాహన





చందూర్‌లో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు.. సాలంపాడ్ క్యాంప్‌లో..

రుద్రూర్‌: చందూర్‌లో శనివారం కృషి విజ్ఞాన కేంద్రం, జగిత్యాల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వయ్యారిభామ కలుపు మొక్క నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కలుపు మొక్క వల్ల కలిగే నష్టాలు, నివారణ చర్యలు గురించి విద్యార్థులు వివరించారు. కలుపు మొక్కతో కంపోస్టు తయారు చేసే విధానం తెలియజేశారు. సర్పంచ్ కర్లం సాయరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్, ఉపసర్పంచ్ శేఖర్, రైతుసమితి కోఆర్డినేటర్ కుమ్మరి బాబు పాల్గొన్నారు.

బోధన్‌: సాలూర మండలం లోని సాలంపాడ్ క్యాంప్‌లో వయ్యారి భామ కలుపు మొక్క నివారణపై రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం, జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలుపు మొక్క వల్ల కలిగే నష్టాలను వివరించారు. సొసైటీ చైర్మన్ బ్రాహ్మారెడ్డి, రైతులు వెంకటేశ్వర్‌రెడ్డి, సుందర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల వైన్స్‌కు పెరిగిన క్రేజ్

- గతంలో కంటే 31 దరఖాస్తులు ఎక్కువ
- జిల్లాలో మూడో స్థానం

మోర్తాడ్ : ఏర్గట్ల మండల కేంద్రంలోని వైన్స్‌కు క్రేజ్ పెరిగింది. ఈ వైన్స్ లైసెన్స్‌ను దక్కించుకోవడానికి మద్యం వ్యాపారులు పోటీపడ్డారు. గతంలో 73 దరఖాస్తులు ఎక్సైజ్ శాఖకు అందగా ఈ సారి 31 పెరిగి 104 దరఖాస్తులు అందాయి. ఏర్గట్ల వైన్స్‌కు వచ్చిన దరఖాస్తులతో ప్రభుత్వానికి రూ.2.08 కోట్ల ఆదాయం సమకూరింది. ముబారక్‌నగర్, మోపాల్ మద్యం దుకాణాలకు దరఖాస్తుల్లో మొదటి, రెండో స్థానాల్లో నిలిచాయి. ఏర్గట్ల మండలంలో ఎనిమిది గ్రామాలు ఉన్నాయి. అలాగే నిర్మల్, జగిత్యాల్ జిల్లాలకు సంబంధించిన గ్రామాల ప్రజలు ఈ ప్రాంతం నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో మద్యం అమ్మకాలు జోరుగానే సాగుతాయి. అందువల్లే ఏర్గట్ల వైన్స్‌ను దక్కించుకోవడానికి వ్యాపారులు పోటీపడుతుంటారు.


సంక్షిప్తం

గొడుగుల పంపిణీ



మాక్లూర్: మండలంలోని చిక్లి గ్రామంలో ప్రజలకు శనివారం బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు దీమేర శ్రీకాంత్ బీఆర్ఎస్ గొడుగులను పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ గుండు రవి, బీఆర్ఎస్ నాయకులు షేర్‌ఖాన్, ఎర్రన్న, అనీఫ్, రాజేశ్వర్, దేవేందర్, రాజన్న, కాజమియ్య, ప్రసాద్, చిన్న రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధికి సన్మానం



ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి నివాసంలో శనివారం జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన జెస్సు అనిల్ కుమార్‌ను సత్కరించారు. నాయకులు కొర్ర గంగాధర్, గోవింద్ పేట్ సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజు, ధోండి ప్రకాష్, పులి యుగంధర్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

సెల్‌ఫోన్‌ల రికవరీ

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో చోరీకి గురైన సెల్‌ఫోన్లను శనివారం పోలీసులు రికవరీ చేశారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో ఫిర్యాదు చేయగా, 10 మొబైల్ ఫోన్లను పోలీసులు గుర్తించారు. శనివారం బాధితులకు ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబు అందజేశారు.

రెయినీడే సంబురాలు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని జెంటిల్‌కిడ్స్ ప్లేస్కూల్‌లో శనివారం రెయినీడే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పడవలు, గొడుగులను తయారు చేసి నీటిలో ప్రదర్శించారు. కరస్పాడెంట్ గుజరాతి ప్రకాష్, ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంతి హైస్కూల్‌లో రెడ్‌డే..

పెర్కిట్‌లో గల కాంతి హైస్కూల్‌లో రెడ్‌డే సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతిగంగారెడ్డి మాట్లాడుతూ.. ఎరుపు రంగులలో ఉన్న పండ్ల విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులు ఎరుపు రంగులలో బొమ్మలను తయారు చేశారు.

పాఠశాలల్లో మాక్ పోలింగ్

ఆర్మూర్‌టౌన్‌: మండలంలోని చేపూర్‌లో గల క్షత్రీయ పాఠశాలలో, ఆర్మూర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్‌లు మాట్లాడుతూ.. ఓటు వేసే విధానం విద్యార్థులకు తెలుసుకోవడానికి ఈ మాక్ పోలింగ్ ఉపయోగపడుతాయన్నారు. ఎన్నికల ప్రక్రియ వల్ల నాయకత్వ లక్షణాలు అలవరుతాయన్నారు. ఎన్నికల్లో హెడ్‌బాయ్, హెడ్ గర్ల్‌లను విద్యార్థులు ఎన్నుకున్నారు. క్షత్రీయ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరనున్న మహిపాల్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్‌: అంకాపూర్‌కు చెందిన కునిటీ సీడ్స్ వ్యాపారీ మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్మూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

ఘనంగా కేశవేణు జన్మదిన వేడుకలు

బోధన్‌: పట్టణంలో శనివారం కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు, నిజామాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కురుమ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు కేక్ కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. నాయకులు రవి, వీరయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



రుద్రూర్‌: మండల కేంద్రంలో శనివారం పీఎం మోదీ చిత్రపటానికి బీజేపీ మండల కమిటీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ప్రవేశ పెట్టి, చేతివృత్తి వారికి రూ. 3లక్షల రుణం ఇవ్వడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు హరికృష్ణ, గజేందర్, తోట శంకర్, బాలరాజు, వినోద్‌కుమార్, కృష్ణంరాజు, శివ, సాయినాథ్, కన్నె శ్రీనివాస్, శివప్రసాద్, సతీష్, సాయిలు పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన అభ్యర్థికి సన్మానం..

బాల్కొండ: మండలంలోని ఇత్వార్ పేట్ గ్రామానికి చెందిన గద్దల సంజయ్ ఎస్సైగా ఎంపికయ్యాడు. దీంతో శనివారం గ్రామంలో సంజయ్‌ను, కుటుంబ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ సంతకుల సాయమ్మ జువ్వన్న, ఉప సర్పంచ్ చిన్న రాజన్న, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆలోచనను విరమించుకోవాలి

రెంజల్(బోధన్): రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీల వర్గీకరణ ఆలోచనలను రాజకీయ పార్టీలు విరమించుకోవాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి ఒక ప్రకటనలో సూచించారు. మాలలు సంఘటితంగా ముందుకు వచ్చి బీజేపీ, కాంగ్రెస్‌లను ఓటు ద్వార కనుమరుగు చేయాలని సూచించారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం





ఆర్మూర్‌లో సీనియర్ ఫొటోగ్రాఫర్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు.. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



మోర్తాడ్ మండల కేంద్రంలో..

ఆర్మూర్‌టౌన్/మోర్తాడ్/రుద్రూర్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్మూర్‌లో లయన్స్‌క్లబ్ అఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ నూకల ఉమాపతిని క్లబ్ అధ్యక్షుడు మోహన్‌దాస్ సన్మానించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పట్వారి గోపి కృష్ణ, సీనియర్ ఫొటోగ్రాఫర్స్‌లు గంగాధర్, కే.విజయ్ కుమార్, విజయ్ కుమార్, సంపత్, సన్నీ, రాకేశ్‌లను సత్కరించారు. మోర్తాడ్ మండలంలోని శెట్‌పల్లిలో సీనియర్ ఫొటోగ్రాఫర్ శ్రీనివాస్‌ను కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు మహేష్ సత్కరించారు. ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు మోహన్, హుస్సేన్, శ్యామ్, శేఖర్, యువరాజ్, సాయిలు ఉన్నారు.

నిలిచిన కట్ట మరమ్మతులు



వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ చెరువుకు గండిపడిన చోట ఇరిగేషన్ అధికారులు మరమ్మతులు చేపట్టగా, శనివారం కురిసిన భారీ వర్షం వల్ల పనులు నిలిచిపోయాయి. జాన్కంపేట్ చెరువుకు గోవింద్‌పేట్ వైపు నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో చెరువుకు ప్రవాహం ఎక్కువై గండి పడిన చోటు నుంచి వరదనీరు కిందికి ప్రవహిస్తోంది. ఇటీవల గండి పడినచోట అధికారులు గైడ్‌వాల్ నిర్మాణం ప్రారంభించారు. అంతలోనే వర్షం రావడంతో ప్రవాహం వచ్చి పనులు సాగకుండా చేసిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

మెరుగైన వైద్యమందించాలి



రుద్రూర్ : కోటగిరి మండల కేంద్రంలోని సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) స్థాయి పెంపుదలతో నూతన భవనం నిర్మాణం చేస్తున్నందున రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి సుదర్శనం సూచించారు. కోటగిరి సీహెచ్‌సీని శనివారం ఆయన సందర్శించారు. నూతన భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోకి మారాలని ఆదేశించారు. లెప్రసీ సర్వేను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఆయనతో పాటు ఆస్పత్రి వైద్యాధికారిని సుప్రియ, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరు అదృశ్యం

నవీపేట: నవీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొల్దా గ్రామానికి చెందిన మెట్‌పల్లి మల్కన్న (46) అదృశ్యమైనట్లు ఎస్సై యాదగిరిగౌడ్ శనివారం తెలిపారు. పొల్దా శివారులోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లిన ఆయన ఇంటికి తిరిగిరాలేదన్నారు. కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆధ్యాత్మికం..

నర్సింహస్వామికి ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని నర్సింహస్వామి ఆలయంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుడు వెంకయ్య స్వామివారికి అభిషేకం నిర్వహించి, అలంకరించారు. భక్తులు స్వామివారికి పప్పులహారం నైవేద్యం సమర్పించి మొక్కులుతీర్చుకున్నారు.

జెండా బాలాజీ జాతర ప్రారంభం

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని జెండాగల్లీ వేంకటేశ్వర ఆలయ ఆవరణలో శనివారం జెండా బాలాజీ జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా జెండాతో సర్వసమాజ్ సభ్యులు ఆలయం చుట్టు ఐదు ప్రదక్షణలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. భక్తులు 9రోజుల పాటు ఆలయంలో జెండాకు పూజలు చేయనున్నారు. తొమ్మిదో రోజు జెండాను అంకాపూర్ గ్రామస్తులకు అప్పగిస్తారు.





మారుతి ఆలయంలో..

బోధన్‌: పట్టణంలోని మారుతి మందిరంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్ర యాదవ్, సీఐ ప్రేమ్‌కుమార్ పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ మహరాజ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక



నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని కౌల్పూర్‌లో శనివారం బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం..

బాల్కొండ: ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బాల్కొండ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఇందిరా ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9441862796 ను సంప్రదించాలన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	బ్లూ బెటిల్-10.10 7.20
	పిజ్జా-3 ది మమ్మీ (తెలుగు) -1.00
	భోళా శంకర్ -4.00
	గదర్-2 (హిందీ) -10.10
స్క్రీన్-2 -	జైలర్ (తెలుగు) -11.45, 3.10, 10.00
స్క్రీన్-3 -	డీడీ రిటర్న్స్ (తెలుగు) -11.50
	గదర్-2 (హిందీ) -2.35
	జిలేబి (తెలుగు) - 6.10
	యోగి (తెలుగు) - 9.10
స్క్రీన్-4 -	గాంఢీ (తెలుగు) - 10.00
	రఘువరన్ బీటెక్ - 1.20
	ప్రేమ్ కుమార్ (తెలుగు) -4.10
	మిస్టర్ (తెలుగు) - 7.20
	డీడీ రిటర్న్స్ (తెలుగు) -10.20

అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం



బోధన్‌: కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిపై ఎమ్మెల్యే షకీల్ అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఉమ్మడి బోధన్ మండల నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే అభద్రతతో ఎమ్మెల్యే మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలతో వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. విలువలకు కట్టుబడి సుదర్శన్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారని తెలిపారు. మళ్లీ సుదర్శన్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించబోమని తెలిపారు. నాయకులు మందర్నా రవి, రవీందర్‌రెడ్డి, నాగేశ్వర్ రావుచ రమేష్ తదితరులు పాల్గొన్నారు.